క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ

బజార్‌హత్నూర్: మండల కేంద్రానికి చెందిన సూది రాములు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం గ్రామానికి చేరుకుని మృతుడి కుమారులు సూది నంది నర్సయ్య, సూది వినయక్, అల్లుడు చట్ల గజ్జయ్యను పరామర్శించారు.
బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామానికి చెందిన జక్క రాంరెడ్డి మాతృమూర్తి, కంతి భోజారెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం పరామర్శించారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా ఇంద్రశేఖర్

బేల: బీజేపీ మండల అధ్యక్షుడిగా వట్టిపెల్లి ఇంద్రశేఖర్‌ను అధిష్ఠానం ప్రకటించడంపై గురువారం మండల కేంద్రంలో నాయకులు సంబురాలు జరుపుకున్నారు. స్థానిక శివాజీ చౌరస్తాలో టపాసులు పేల్చి, మిఠాయిలు తినిపించారు. దత్తా నిక్కమ్, బోనిగిరివార్ గణేష్, మెంచు నరేందర్, రామెల్లి మోరేశ్వర్, శివ కుమార్, రాము పాల్గొన్నారు.

నేడు విజయ డెయిరీ ప్రారంభం

కైలాస్‌నగర్: ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మెప్మా ద్వారా శ్రీమహాలక్ష్మి ఎస్‌హెచ్‌జీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ యూనిట్‌ను శుక్రవారం ప్రారంభిస్తున్నట్లు మెప్మా డీఎంసీ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

సెలవు దినంగా ప్రకటించాలి


మాట్లాడుతున్న మహేందర్ జాదవ్

నేరడిగొండ: సేవాలాల్ జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. బంజారా జాతికి జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించకపోతే లంబాడా జాతి ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి పాండు నాయక్, సందీప్ నాయక్, శ్రీనివాస్, లంబాడా నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయండి


వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

బజార్‌హత్నూర్: మండలంలోని గిర్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామాన్ని బలన్‌పూర్ గ్రామంతో కలిపి కొత్తగా గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. గురువారం తహసీల్దార్ శంకర్‌కు బలన్‌పూర్, కొత్తపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాండురంగ్, నాగోరావ్, కండేరావ్, పూర్ణచంద్, అజయ్, మెస్రం ప్రకాష్ పాల్గొన్నారు.

మాభూమి కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

బోథ్: ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ చేపట్టిన 15000 కిలోమీటర్ల పాదయాత్రకు సంబంధించిన మాభూమి కరపత్రాలను ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గొర్రె గంగయ్య, అవునూరి అడెల్లు, సూర్యగనర్ గ్రామానికి చెందిన మానాల రాజులు పార్టీలో చేరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు రాజ్యాధికారం సాధించే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొండమడుగు గణేష్, కుందూరు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఒకరి రిమాండ్

ఆదిలాబాద్‌రూరల్: అత్యాచారం, కిడ్నాప్ కేసులో పోక్సో చట్టం కింద యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మావల ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మావల పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ కాలనీకి చెందిన యువతిని ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్‌కు చెందిన పవన్ కుమార్ కిడ్నాప్ చేశాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 25న కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, గురువారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని పేర్కొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి


కైలాస్‌నగర్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కైలాస్‌నగర్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతిని గురువారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రజాసేవభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ చూపిన మార్గంలో నడుస్తూ.. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని గాంధీజీ కలలుకన్న స్వరాజ్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నగేశ్, గిమ్మ సంతోష్ నర్సింగ్, దర్శనాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.
తాంసి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి తహసీల్దార్ లక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గణేష్, ఆర్ఐ సంతోశ్, సీనియర్ అసిస్టెంట్ నరేశ్, సిబ్బంది ప్రవీణ్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఆశయాలను కొనసాగించాలి

ఎదులాపురం: మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. నాయకులు కుంటాల రాములు, అమీనాఖాన్, అరుణ్‌కుమార్, షేక్ పాషా, మహబూబ్ ఖాన్, తబ్రేజ్‌ఖాన్, గణేష్ పాల్గొన్నారు.
ఆదిలాబాద్‌టౌన్: గాంధీ చూపిన బాటలో ప్రతిఒక్కరూ నడవాలని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, మహేశ్, సాగర్, శ్రీవర్ధన్, కిరణ్, దినేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


ఎదులాపురం: నివాళులర్పిస్తున్న నాయకులు


ఆదిలాబాద్‌టౌన్: నివాళులర్పిస్తున్న మౌనిష్ రెడ్డి

ఘనంగా విగ్రహ శోభాయాత్ర


బోథ్: మండల కేంద్రంలోని కొట్టాల పోచమ్మ విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో పోచమ్మ విగ్రహ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధుల గుండా భాజా భజంత్రీలతో శోభాయాత్ర చేపట్టారు. అనంతరం వేద పండితులు సదానంద శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

‘అనుచిత వ్యాఖ్యలు సరికాదు’


మాట్లాడుతున్న ఉయిక సుదర్శన్

నేరడిగొండ: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇర్ఫాన్‌పై విచారణ జరిపించాలని ప్రధాన్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు ఉయిక సుదర్శన్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కుంటాల(కె) గ్రామంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మత కలహాలు సృష్టిస్తూ రెచ్చగొట్టేలా ప్రయత్నించడం సరికాదని మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఇచ్చోడ మార్కెట్ డైరెక్టర్ పుర్క జంగుబాపు, సార్మేడి ఆత్రం గంగారాం, పి.గంగాధర్, నగేశ్, శ్రీను, గోవర్ధన్, గంగాధర్, ప్రహ్లాద్, శ్రీహరి, శంకర్, గణేష్ పాల్గొన్నారు.

కుష్ఠు నిర్మూలనకు కృషి చేయాలి


గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్యాధికారి

తాంసి: కుష్ఠు నిర్మూలనకు ప్రతిఒకరూ సహకరించాలని మండల వైద్యాధికారి కావ్యవాణి అన్నారు. గురువారం మండలంలోని పొన్నారి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగన్న, మాజీ వైస్ ఎంపీపీ రేఖ, సంపత్ కుమారి, లక్ష్మి, లక్షి్మపతి, అశోక్, రఘు పాల్గొన్నారు.
నేరడిగొండ: కుష్ఠు నివారణ కోసం వైద్యశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్‌ఈవో పవార్ రవీందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు వాంకిడి గ్రామంలో అవగాహన కల్పించారు. సరైన సమయంలో వైద్యం చేయించుకుంటే ఫలితం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఏఎన్‌ఎంలు సంగీత, లలిత, సౌందర్య, జగదీశ్వర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.
ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో యాలప్‌గూడలో గల సబ్ సెంటర్ కుష్ఠుపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి సెక్టార్ హెల్త్ సూపర్‌వైజర్ బొమ్మెత సుభాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ కృష్ణవేణి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి, నల్ల ఈశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సమీరా పాల్గొన్నారు.

బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ యశోద

బజార్‌హత్నూర్: బాలికల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన బేటీ బచావో బేటీ పడావో పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం కోఆర్డినేటర్ యశోద అన్నారు. గురువారం మండలంలోని గిర్నూర్ సెక్టర్‌లోని అంగన్‌వాడీ టీచర్లకు యశోద అవగాహన కల్పించారు. పీసీపీఎన్‌డీటీ, ఎంటీపీ చట్టాలు, బేటీ బచావో బేటీ పడావో పథకం, మిషన్‌శక్తి పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో చంద్రకళ, భాగ్యలక్ష్మి, హేమలత, రాధ, పుష్పలత, సంగీత పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి


మాట్లాడుతున్న వామన్ రావు

తలమడుగు: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని శ్రీశ్రీ పరమాంస సద్గురు పూలాజా బాబా తనయుడు వామన్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పూలాజీ బాబా ధ్యాన కేంద్రంలో ఆధ్యాత్మిక ఆత్మజ్ఞానం సదస్సు నిర్వహించారు. నేటి శాస్త్ర సాంకేతిక యుగంలో మనిషికి మనశాంతి లేకుండా పోయిందన్నారు. అనంతరం సామూహిక ధ్యానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాటిపెల్లి సురేశ్‌రెడ్డి, నీలగిరి అశోక్, తుకారం మహరాజ్, సునీత వెంకట్, చంద్రశేఖర్, ఎంఈవో వెంకట్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్ పాల్గొన్నారు.

భోజనంలో నాణ్యత పాటించాలి


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో

తాంసి: మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని ఎంపీడీవో గడ్డం మోహన్ రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని కప్పర్ల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పోషణ చర్చలో భాగంగా భోజనాన్ని పరిశీలించి, స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఉపాధ్యాయులు స్వామి, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలి


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

బేల: విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలని మండల ప్రత్యేకాధికారి మనోహర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని తనిఖీ చేశారు. సరుకుల నిల్వ, వంట గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులు, సీఆర్టీల హాజరు రిజిష్టర్‌లను పరిశీలించారు. పదో తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధత, సులువుగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించడానికి మెళుకువలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకాధికారి గేడం నవీన, ఎంపీడీవో మహేందర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలుంటే వైద్యులను సంప్రదించాలి


మాట్లాడుతున్న హెచ్‌ఈవో పవార్ రవీందర్

నేరడిగొండ: గ్రామాల్లో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్‌ఈవో పవార్ రవీందర్ అన్నారు. నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వడూర్ గ్రామంలో అవగాహన కల్పించారు. దీర్ఘకాలంగా దగ్గు, జ్వరం, ఇతర సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంగీత, సౌందర్య, సుజాత, పుష్ప, సంధ్య పాల్గొన్నారు.

మహాత్మా ప్రభుత్వం కళ్లు తెరిపించు


నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ: ఓ మహాత్మా అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించు అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి దారి చూపించు, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చేలా చూడు అంటు నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి, రాథోడ్ సజన్, వెంకట రమణ, దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మొట్టే కిరణ్ పాల్గొన్నారు.
ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్నా.. హామీలు అమలు చేయడం లేదని గురువారం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కేవలం 30 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని, షాదీముబారక్, కల్యాణలక్ష్మి తులం బంగారం ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. నాయకులు సాజిదొద్దీన్, రమేశ్, నారాయణ, ధమ్మపాల్ పాల్గొన్నారు.
బోథ్: ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలో ర్యాలీతో వెళ్లి 420 హామీలు నెరవేర్చే విధంగా చూడాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ రెడ్డి, సత్యనారాయణ, ఎలుక రాజు, మల్లెపూల సుభాష్, శ్రీధర్ రెడ్డి, రాయల్, ప్రవీణ్, ప్రశాంత్, సోమన్న పాల్గొన్నారు.
నార్నూర్: గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద బీఆర్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఇచ్చిన ఒక్క హామీని కూడా సరిగా అమలు చేయలేదని ఆరోపించారు. రైతు భరోసా పూర్తిగా స్థాయిలో అమలు కాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఉర్వేత రూప్‌దేవ్, తోడసం నాగోరావు, సయ్యద్ ఖాశీం, రాథోడ్ విష్ణు, రూప్‌దేవ్, ఫేరోజ్‌ఖాన్, రాథోడ్ దేవికబాయి, లోకండే చంద్రశేఖర్, రాథోడ్ రమేశ్, సుల్తాన్‌బాబాఖాన్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

బజార్‌హత్నూర్: కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చ చేయాలని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కానిందే రాజా రాం, యువజన సంఘం అధ్యక్షుడు డుబ్బు ల చంద్రశేఖర్ అన్నారు. గురువారం మహా త్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలి పారు. కార్యక్రమంలో చిల్కూరి భూమన్న, లక్ష్మణ్, దీసీ రమణ, ప్రశాంత్, సాయన్న, అరుణ్, ప్రభు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సంబురాలు

నార్నూర్: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం 72వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంలో సంఘం జెండాను జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డి నాయక్ ఆవిష్కరించారు. ప్రతీ తండాలో, గ్రామాల్లో జెండా ఎగరవేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ అడే సురేశ్, చౌహాన్ యశ్వంత్‌రావు, జాదవ్ చంద్రకాంత్, అడే విలాస్, జాదవ్ రోహిదాస్, రాథోడ్ రమేశ్ పాల్గొన్నారు.

చోరీ నిందితుడి అరెస్ట్

తలమడుగు: మండలంలోని పలు ఆలయాల్లో దొంగతనానికి పాల్పడిన దొంగను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై అంజమ్మ తెలిపారు. తలమడుగు మండల కేంద్రానికి చెందిన వడ్డటి సంతోష్ బుధవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో గల దుర్గమాత ఆలయంలో అమ్మవారి మెడలోని నగలు దొంగలించగా పూజరి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. దీంతో పోలీసులు విచారించగా కుచులపూర్ గ్రామంలోని హనుమన్ ఆలయంలో వెండి కిరీటం, తలమడుగు మండల కేంద్రంలోని పంట పొలంలో విద్యుత్ మోటార్, హనుమాన్ ఆలయంలో వెండి గొలుసు దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకొని సంతోష్‌ను రిమాండ్ పంపినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పోస్టాఫీసు మంజూరు చేయాలి


నినాదాలు చేస్తున్న రైతులు, కూలీలు

బేల: బేల మండలానికి సబ్ పోస్టాఫీసు మంజూరు చేయాలని కాంఘర్‌పూర్ రైతులు, కూలీలు, మహిళలు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కాంఘర్‌పూర్ గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో సబ్ పోస్టాఫీసు కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సబ్ పోస్టాఫీసు లేకపోవడంతో పోస్టల్ ఆర్డీ ఖాతాలు, డిపాజిట్‌లు, విత్‌డ్రాలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ పోస్టల్ సేవల కోసం 39 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిమ్మ (జైనథ్ మండలం) సబ్ పోస్టాఫీసుకు వెళ్లాల్సి వస్తుందని వాపోయారు.

‘విద్యావ్యవస్థను పట్టించుకోని ప్రభుత్వం’


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, అభ్యర్థి కొమురయ్య

ఆదిలాబాద్: విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గురువారం బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యతో కలిసి ప్రచారం నిర్వహించారు. విద్యా వ్యవస్థతోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందన్నారు. గత బీఆర్‌ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పట్టించుకోలేదన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొమురయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రత్నాకర్ రెడ్డి, దారట్ల జీవన్, బోయర్ విజయ్ పాల్గొన్నారు.

‘కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి’


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

భైంసా: పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, మంత్రి సీతక్క అన్నారు. గురువారం బాసరలోని ఓ ప్రైవేటు సత్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పార్టీ కార్యకర్తలంతా ఐక్యంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు కలిసి పని చేస్తేనే విజయ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. సమావేశంలో భైంసా మార్కె ట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావుపటేల్, మాజీ ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, వేణుగోపాలాచారి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ పలువురు పార్టీ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీతక్కను కలిసిన టోల్ ప్లాజా కార్మికులు

సోన్: తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం మంత్రి సీతక్కతోపాటు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారిని బాసరలో కలిసి విన్నవించారు మండలంలోని గంజాల్ టోల్ ప్లాజాలో పని చేస్తున్న కార్మికులు. నూతన యాజమాన్యం వేతనాలు తగ్గిస్తామని.. సగం మందిని విధుల్లోంచి తొలగిస్తామని భయపెడుతున్నారని.. తమకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్, మాజీ సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, టోల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.